


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల

గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు 8

# కూటమి వైపు ప్రజలందరి చూపు

## ప్రజాపాలన అందిస్తున్న ప్రభుత్వం

## తెదేపాలోకి చేరిన పది కుటుంబాలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మండలం ఎర్రఓబనపల్లి గ్రామం వైసిపి నాయకులు కైపు బ్రహ్మారెడ్డి, మరో 10 కుటుంబాలు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ వైసిపిని వీడి తెదేపాలోకి చేరడం శుభపరిణామం అన్నారు. మన మంచి ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారని, కూటమి పాలనకు ఆకర్షితులై రాజకీయాలకతీతంగా మన ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని వివరించారు. మన కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. పార్టీలోకి చేరిన వారిలో కైపు బ్రహ్మారెడ్డి, పేరం చిన్న నాగిరెడ్డి, ఎడమకంటి చిన్న వెంకటేశ్వర రెడ్డి, పేరం ఓబుల్ రెడ్డి, పేరం క్రిష్ణా రెడ్డి, గొల్లకుంట్ల భ్రమ్మాహయ్య, కోటయ్య, కోటకొండ నాని, షేక్ విజిన్, సోము సిద్ధారెడ్డి తదితరులు ఉన్నారు. ఎర్ర ఓబనపల్లి గ్రామ టీడీపీ నాయకులు మేడం శ్రీనివాస రెడ్డి, బొగ్గర సుబ్బారావు, మారం వెంకటేశ్వర రెడ్డి, ఆదిరెడ్డి, పేరం నాగిరెడ్డి, షేక్ అశోక్, నాగూర్ వలి, ఆలు సుబ్బారావు, వెంకటరెడ్డి షేక్ ఖాజావలి, షేక్ ఖాసీంబి, కైపుఈ కార్యక్రమంలో ఎర్ర ఓబనపల్లి గ్రామ టీడీపీ నాయకులు మేడం శ్రీనివాస రెడ్డి, బొగ్గర సుబ్బారావు, మారం వెంకటేశ్వర రెడ్డి, ఆదిరెడ్డి, పేరం నాగిరెడ్డి, షేక్ అశోక్, నాగూర్ వలి, ఆలు సుబ్బారావు, వెంకటరెడ్డి, షేక్ ఖాజావలి, షేక్ ఖాసీంబీ, కైపు రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# పొట్టిశ్రీరాములు త్యాగనిరతి అజరామరం

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం అమరులైన త్యాగజీవి

శ్రీరాములు స్ఫూర్తితో కూటమి సర్కార్ సుపరిపాలన

ఘనంగా అమరజీవి పొట్టిశ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు

ఘన నివాళులు అర్పించిన కలెక్టర్, పర్యటక సంస్థ చైర్మన్ నూకసాని, ఎమ్మెల్యేలు ఉగ్ర, దామచర్ల, ముత్తుముల, ఇన్‌చార్జ్‌లు గొట్టిపాటి లక్ష్మీ, ఎరిక్షన్





కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల గౌరవం కోసం, హక్కుల కోసం, తెలుగు వారి భవిష్యత్తు కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని మనం ఎప్పటికినీ మరచిపోలేమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కనిగిరిలోని ఎంబిఆర్ కళ్యాణ మండలంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలను కనిగిరి ప్రాంతంలో ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతానికి దగ్గరగా ఉన్నటువంటి పిసి పల్లి మండలం, పడమటి పల్లె గ్రామం అమరజీవి పొట్టి శ్రీరాములు పూర్వీకులది కావడం జిల్లా ప్రజల అదృష్టంగా భావించవచ్చన్నారు. ఆయన తెలుగు ప్రజల గౌరవం కోసం, హక్కుల కోసం, తెలుగు వారి భవిష్యత్తు కోసం వారు చేసినత్యాగాన్ని మనం ఎప్పటికినీ మరచిపోలేమన్నారు. ఆయన చేసిన 58 రోజుల నిరాహార దీక్ష, ప్రాణ త్యాగం వలన కేంద్ర ప్రభుత్వం ఆనాడు తెలుగు వారికి ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు సంకల్పంతో పనిచేసినప్పుడే అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి మనమంతా నిజమైన నివాళులు అర్పించిన వారమౌతామన్నారు.

**అమరజీవి ఆశయాలతో ముందుకెళ్తాం: ఎమ్మెల్యేలు ఉగ్ర, దామచర్ల, ముత్తుముల**

కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, తదితరులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి పొట్టి శ్రీరాములు ఈ ప్రాంత వాసులు కావడం ఎంతో సంతోషకరమన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై,

మిగతా 3లో

# తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ జె.వెంకటమురళి






బాపట్ల, మేజర్‌న్యూస్: వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి అధికారులకు సూచించారు. బుధవారం, స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఏఈలు, డిఇలు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండల ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వాటర్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ల వివరాలు, వాటిలోని నీటిమట్టాల విషయమై కెడబ్ల్యూడి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో కెడబ్ల్యూడి కింద 75 వాటర్ ట్యాంకులు ఉన్నాయని అందులో 53 ట్యాంకులు 90 శాతం, 15 ట్యాంకులు 20 నుండి 50 శాతం, 7 ట్యాంకులు 25 శాతం లోపు నీళ్లు ఉన్నాయని, అదేవిధంగా 3 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఉన్నాయని, బాపట్లలో 33 శాతం, రేపల్లెలో 44 శాతం, చీరాలలో 73 శాతం, నీటి నిలువలు ఉన్నాయని కృష్ణ పశ్చిమ డెల్టా ఎస్సీ వెంకట్ రత్నం కలెక్టర్ కు వివరించారు. ఎన్.ఎస్. పి కింద జిల్లాలో 40 ట్యాంకులు ఉన్నాయని, వాటిలో నీరు 45 రోజులు పాటు వస్తాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు వివరించారు. బాపట్ల సమ్మర్ స్టోరేజ్ లోని నీరు వారం రోజులు పాటు మాత్రమే అవసరాలకు సరిపోతాయని, రేపల్లెలోని సమ్మర్ స్టోరేజ్‌లోని నీరు ఒక మాసం పాటు, చీరాల సమ్మర్ స్టోరేజ్‌లోని నీరు 120 రోజులు పాటు అవసరాలకు సరిపోతాయని మున్సిపల్ కమిషనర్లు వివరించారు. బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నీరు అవసరం ఉన్నందున కృష్ణ పశ్చిమ డెల్టా నుండి నీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆ నీటిని పశ్చిమ డెల్టాకు విడుదల చేసిన తర్వాత మూడు రోజులలు తరువాత బాపట్లకు వస్తాయని, పశ్చిమ డెల్టాకు 15 రోజులు పాటు నీరు విడుదల జరుగుతుందని అధికారులు తెలిపారు. వేసవిలో ఏ ప్రాంతంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వీరలేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి డి గంగాధర్ గౌడ్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఏఈ లు, డి ఇ లు, వీక్షణ ద్వారా రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు, అద్దంకి, రేపల్లె మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

సేటి దినపత్రిక సూర్య
www.suryaa.com




# మాతా శిశు మరణాలు నివారించాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: మాతా శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి డాక్టర్లను ఆదేశించారు. బుధవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గత సంవత్సరం ఆగస్టు మాసంలో సంభవించిన 2 ప్రసవ మరణాలపై జిల్లా కలెక్టర్ మాత శిశు మరణాల కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. తొలుత నిడమానూరు గ్రామానికి చెందిన మానికల లక్ష్మి, చీరాల ఏరియా ఆసుపత్రిలో ప్రసవించబడి, అత్యవసర పరిస్థితుల్లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని డాక్టర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. తేది. 31.8.24న గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినందున కేసుకు సంబంధించి జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్యం అందించిన డాక్టర్లను ఆరా తీశారు. ఆమెకు సంబంధించిన మాతా శిశు సంరక్షణ కార్డు ను తనిఖీ చేశారు. లక్ష్మికి అందించిన వైద్యము, ఇంజక్షన్లు, వ్యాక్సిన్ ల పై ఆరా తీశారు. అంగన్వాడీల ద్వారా అందించిన ఆహారముపై ఆరా తీశారు. లక్ష్మీ కి సంబంధించిన మాతా శిశు సంరక్షణ కార్డులో ఆమెది తొమ్మిదవ ప్రసవం అని, ఆ కేసు ఎక్కువ రిస్క్ తో కూడుకున్నదని నమోదు చేయడాన్ని, సంబంధిత వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మికి వైద్యం అందించుటలో తీసుకున్న చర్యలపై ఆయన అసహనం వ్యక్తపరిచారు. ఈ మరణానికి సంబంధించి వైద్యం అందించిన డాక్టర్లు, ఇతర సిబ్బంది పై తగు చర్యలను తీసుకోవాలని అందుకు సంబంధించి నివేదిక తయారు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డాక్టర్ రామకృష్ణ, వైద్యం అందించిన డాక్టర్లు, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్లు, పబ్లిక్ హెల్త్ నర్సులు, హెల్త్ ప్రోగ్రామర్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.70 వేలు బహుకరణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న నర్రా వారి విలవేల్పు గుడార అంకమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి జరుగుతున్న పనులను సుబ్బయ్య పరిశీలించి త్వరగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా పిన్ని బోయిన వారిపాలెంకు చెందిన నర్రా ఆదినారాయణ అంకమ్మ తల్లి ఆలయానికి తలుపులు నిర్మింపజేయాలని తన సొంత నిధులు 70 వేలు నగదును నర్రా సుబ్బయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, బీసీ సంక్షేమసంఘ జిల్లా అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు, బీసీ నాయకులు, గ్రామ పెద్దలు, ఉన్నారు.

## సమకూడిన ఆదాయం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో భక్తులు సమర్పించిన ఐదు కానుకలు హుండీలను బుధవారం గుంటూరు డిప్యూటీ కమిషనర్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎమ్ గోపి పర్యవేక్షణలో పొన్నూరు హెచ్డిఎఫ్సి బ్యాంకు సిబ్బంది, చందోలు పోలీసు శాఖ, చందోలు, భట్టిప్రోలు, చెరుకుపల్లి, గుళ్ళపల్లి రేపల్లె ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల సహకారముతో హుండీ ఆదాయం లెక్కింపు చేయగా 98 రోజులకు రు.. 4 లక్షల 9వేల 420 రూపాయల ఆదాయము లభించినట్లుగా ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియపరిచారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారము పురుషులు, పంచ కండువా ధరించి మాత్రమే లెక్కింపు చేయించడం జరిగింది. ఈ లెక్కింపు కార్యక్రమాన్ని ఆశాంతం పోలీసు శాఖ వారు దేవాదాయ శాఖ వారు బ్యాంకు సిబ్బంది పర్యవేక్షించారని దేవస్థానం ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలేరమ్మ తల్లి పూజలకు భక్తులకు పిలుపు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి అన్నదాన మహోత్సవం కార్యక్రమంలో శుక్రవారం ఉదయం అమ్మవారికి పొంగళ్ల నివేద, సాయంత్రం ఐదు గంటలకు కోలాటం. శనివారం ఉదయం అమ్మవారికి సామూహిక కుంకుమ పూజ, సాయంత్రం ఆరు గంటలకు భజన కార్యక్రమం, ఆదివారం ఉదయం 6 గంటల నుండి 108 కలశములతో బాపట్ల నగర ఊరేగింపు. 10–30 గంటలకు మహా కుంభహారతి, మధ్యాహ్నం12 గంటలకు అన్న సంతర్పణ జరుగును. కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ తల్లి అభివృద్ధి కమిటీ.

## ప్రభుత్వం నిర్ణయాలు వేగంగా తీసుకోవాలి: ఏబివిపి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో డిగ్రీ కళాశాలల ప్రవేశాల విషయంలో ప్రభుత్వము నిర్ణయాలను వేగముగా తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పవన్ కోరారు. డిగ్రీ స్థాయిలో ఒక మేజరా రెండు మేజర్ల ను ఉంచాలన్న విషయముపై ప్రభుత్వం ఒక కమిటీని వేసి, ఆ కమిటీ సమావేశము నిర్వహించి పది రోజులు కావస్తున్న.ఇంకా ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించక పోవటాన్ని ఏబీవీపీ నిరసిస్తున్నది అన్నారు. మేజర్ల విధి విధానాలపై కమిటీ యొక్క నివేదికని వెంటనే బహిరంగ పరచాలని, అధికారుల సమన్వయ లోపం వల్ల ఇన్ని రోజులుగా కమిటీ నివేదిక రాలేదని విద్యార్థి లోకం భావిస్తున్నదని ఆరోపించారు. విద్యాశాఖ మాత్యులు లోకేష్ వెంటనే ఈ విషయాన్ని పరిశీలించి తగు నిర్ణయాన్ని వెంటనే తీసుకొని విద్యారంగంలో ఏర్పడిన గందరగోళం నివారించాలని కోరారు. ఇంజనీరింగ్ ప్రవేశాలతో ముడి పెట్టకుండా, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభిం చాలని, జూలై మొదటి వారం కల్లా మొదటి డిగ్రీ విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా కందుకూరి వీరేశలింగం జయంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆధునికాంధ్ర సమాజ పితామహుడు కందుకూరి వీరేశలింగం అని రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన కందుకూరి వీరేశలింగం 177 వ జయంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. కందుకూరి వీరేశలి ంగం 130 కి పైగా రచనలు చేశారని 158 కథ లు రచించారని తెలియజేశారు. తెలుగులో రాజశేఖర చరిత్రము అనే తొలి నవల కందుకూరి వారే రచించారని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ కందుకూరి సామాజిక రుగ్మతలు రూపుమాపటానికి వివేకవర్ధిని, సాహితీహిత బోధిని అనే పత్రికలు స్థాపించారన్నారు. హితకారిణి సమాజాన్ని స్థాపించి సమాజ హితం కోసం ఎంతగానో పోరాడారు అని అన్నారు .ఈ సభలో మర్రి మాల్యాద్రి రావు, ఎం జాకాబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, కాళిదాసు, కందుకూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించిన జడ్పిటిసి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం, మేజర్ న్యూస్: గ్రామ ప్రజలకు గ్రామంలో పనులు లేక వేరే ప్రాంతానికి వలస వెళ్లకుండా మన గ్రామంలోనే వందరోజుల పనులు సకాలంలో పనులు కల్పించిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ సహాయ సహకారాలతో మండలంలో 15 పంచా యితీలకు గాను 14 పంచాయితీలకు బుధవారం మహాత్మా గాంధీ జాతీయ హామీ ఉపాది పథకం ద్వారా పనులు ప్రారంభించుకోవడం జరుగుతుం దని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మరియు రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము పనులు ప్రారంభించి మాట్లాడారు. మొదటి విడత మండలంలో 831 పనులను గుర్తించి పనులుప్రారంభించమన్నారు. రూ 8 కోట్ల55 లక్షల పైచిలుకు శాంక్షన్ చేయించి నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రతి ఒక్కరూ వందరోజుల పనులుస ద్వినియోగపరుచుకో వాల నారు. కూచినపూడి, గరువుపాలెం, ప్రజ్ఞం, అముదాలపల్లి గ్రామాలలో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నిజాంపట్నం, నగరం, మండల పార్టీ అధ్యక్షులు నరేష్ యాదవ్, ఉదయ్, టిడిపి సీనియర్ నాయ కుడు నల్లపాటి ఎల్లయ్య, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు, నాయకులు దున్న సంగీతరావు, రామారావు, సర్పంచి కృష్ణ టిడిపి నాయకులు, బిసి సంఘ నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఖర్చు లేని ప్రకృతి వ్యవసాయం: ధనరాజ్




అద్దంకి, మేజర్‌న్యూస్: పెరుగుతున్న సాగు ఖర్చుల ను తగ్గించి వ్యవసాయ దిగుబడులు తగ్గకుండా సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రధాన ఉద్దేశం అని సహాయ వ్యవసాయ సంచాలకులు కే ధనరాజ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ శాఖల పరస్పర సహకార కార్యక్రమం లో భాగం గా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ బేస్డ్ ప్రకృతి వ్యవసాయంపై ఖరీఫ్ 2025 ప్రణాళిక గురించి శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ మండలంలో రాబోయే ఖరీఫ్ లో ప్రతి గ్రామంలో కనీసం 50 ఎకరాలు తగ్గకుండా ప్రకృతి వ్యవసాయం చేసేటట్లు ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచిన నరిశెట్టి రమేష్ బాబు, తొట్టెంపూడి సుభాష్ చంద్రబోస్ ను ఘనం గా సత్కరించారు. ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది రవి కుమార్, అశోక్ కుమార్, కోకిల, నరేంద్ర, గ్రామ వ్యవసాయ సహాయకులు, వి.ఓ ఏ లు, వి.ఏ.ఓ బి లు పాల్గొన్నారు.



## పిఎండిఎస్ కిట్ల తయారి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో ప్రకృతి వ్యవసాయ విభాగానికి సంబంధించి నీలం ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పీఎండీఎస్ కిట్లు తయారు చేయడం జరిగింది.ఈ కిట్లు 20 రకాల విత్తనాలతో 150 కిట్లు తయారు చేయడం జరిగింది.ఇందులో ముఖ్యఅతిథిగా వెల్లటూరు క్లస్టర్ ఇంచార్జ్ మోటూరు పుణ్య శ్రీనివాస రావు,సర్పంచ్ బొజ్జ రవి,నీటి సంఘ సభ్యులు కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు మరియు రైతులు పాల్గొన్నారు. మోటూరు పుణ్య శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని వెల్లటూరు యూనిట్లో మరింత బలోపేతం చేయాలని ప్రతి ఒక్క రైతు కూడా తమ పొలంలో పిఎండిఎస్ వేసుకోవాలని తద్వారా మంచి దిగుబడులను పెంచుకోవాలని అలాగే ఈ పీఎండీఎస్ చేయడం ద్వారా రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు.నీలం ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూడా పిఎండిఎస్ కిట్స్ రైతులకు తక్కువ ధరలకు అందుబాటులో ఉంచడం జరిగిందని,ప్రతి ఒక్క రైతు కూడా ఈ కిట్లుని తమ పొలంలో వాడుకోవాలని తెలియజేశారు.పుణ్య శ్రీనివాసరావు చేతుల మీదుగా రైతులకు కిట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఐ సి ఆర్ పి లు యూనిట్ ఇన్ చార్జెస్.మాస్టర్ ట్రైనర్ నీలం ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ సెల్‌కు విశేష స్పందన



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు,ప్రతి బుధవారం నియోజకవర్గ కేంద్రాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించెందుకు ప్రభుత్వం కార్యక్ర మాన్ని చేపట్టింది.అందులో భాగంగా బుధవారం వేమూరు నియోజకవర్గం అమృతలూరులోని ఆర్యవైశ్య కల్యాణ మండపం నందు పబ్లిక్ గ్రీవెన్సెల్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా.ఆనంద బాబు పాల్గొన్నారు.అమృతలూరు మండల పరిధిలోని అనేకమంది ఈ గ్రీవెన్స్ లో పాల్గొని వారి సమస్యలను శాసనసభ్యులకు తెలియజేశారు.వెంటనే ఆ సమస్య పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి వీలైనంత త్వం ౦గా ఆ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్య క్ర మంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ,కూ టమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలు గిరిజనులకు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు గిరిజనులకు పూర్తి స్థాయిలో అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. పీ.ఎం.జన్ మన్, డీ.ఏ. జె.జీ.యూ.ఏ. పథకాల అమలులో పురోగతి, క్షేత్రస్థాయిలో సమస్యలు తదితర అంశాలపై బుధవారం ప్రకాశం భవన్‌లో ఆమె సమీక్షించారు. ఆయా పథకాల కింద జిల్లాలోని గిరిజన ప్రాంత మండలాల్లో హౌసింగ్, రోడ్డు సదుపాయం, తాగునీరు, విద్యుత్ సదుపాయం, బహుళ ప్రయోజనాల కేంద్రాల నిర్మాణం, వందన్ వికాస్ కేంద్రాల ఏర్పాటు, మొబైల్ కనెక్టివిటీ, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు - ఆధునీకరణ, వంట గ్యాస్ సదుపాయం, నైపుణ్య శిక్షణ తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. వీటి పురోగతిని ఐటిడిఏ పిఓ శివప్రసాద్ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. దీనిపై ఆమె స్పందిస్తూ ఆగష్టు 15 నాటికి గృహ ప్రవేశం చేసేలా ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇతర సదుపాయాల కల్పనలోనూ పురోగతి కనిపించాలని చెప్పారు. మొబైల్ టవర్స్, ఇతర నిర్మాణాలకు అవసరమైన భూమి త్వరగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు కూడా అప్పటికప్పుడే కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ బాల శంకరరావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా పౌరసరకాల సంస్థ మేనేజర్ వరలక్ష్మి, డీ.ఎస్.వో. పద్మశ్రీ, ఐసిడిఎస్, బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి: ఎస్పీ దామోదర్

**- పోలీస్ క్యాంటీన్, జిమ్, హెూంగార్డ్ ఆఫీస్, బ్యారక్‌లు, వాటర్ ప్లాంట్‌లను పరిశీలన -**





ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లాపోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పలు విభాగాలను బుధవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్నటువంటి పోలీసు క్యాంటీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని క్యాంటీన్ లో ఎలాంటి టిఫిన్, టీ, కూల్ డ్రింక్స్ తిను బండారాలు, స్నాక్స్ విక్రయిస్తున్నారు, తదితర అన్ని విషయాలపై ఆరా తీశారు. క్యాంటీన్‌లో నాణ్యమైన టిఫిన్, తిను బండారాలు అందించాలన్నారు. జిమ్‌ను మరింత మెరుగుపరచడానికి, అవసరమైన కొత్త పరికరా లను సమకూర్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయా లని ఆదేశించారు. అలాగే, బ్యారక్‌లలో పరిశు భ్రతను మరింత మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్‌ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# జిల్లా ఎస్పీని కలసిన షేక్ ఖలీఫాతుల్లా భాషా, సిద్దాంబీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్‌ని భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లా బాషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్. సిద్దాంబీలు మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ-శ్రమ్ కార్డుల ప్రయోజనాలు చర్చకు రావడం జరిగింది. ఈ-శ్రమ్ కార్డు పొందిన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఏదైనా ప్రమాదం జరిగి మరణించిన లేదా పూర్తి స్థాయిలో అంగవైకల్యం చెందినా కేంద్ర ప్రభుత్వం పరిహారం అందజేస్తుందని భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లా బాషా తెలిపారు. త్వరలో పోలీసుశాఖలో పనిచేస్తున్న అర్హులైన అందరికీ క్యాంపు ఏర్పాటు చేసి ఈ-శ్రమ్ కార్డులు మరియు రాష్ట్ర ప్రభుత్వం తరపున కార్మిక శాఖ ఇచ్చే కార్డులను అందజేయడానికి ఎస్పీ సహకారం కావాలని కోరగా దీంతో సానుకూలంగా స్పందించారు. ఎస్పీని కలిసిన వారిలో నాయకులు రాములు ఉన్నారు.



# పెదపులివర్రులో ఉపాధి హామీ పనులు ప్రారంభం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామపం చాయతీ పరిధిలోని పెదపాలెంలో ఎంఎీ పీ దావూరి వెంకట లలిత కుమారి చేతు లమీదుగా ఉపాధి హామీ పనులను బుధ వారం ప్రారంభించారు.ఎంపీపీ లలిత కుమారి స్వయంగా కూలీలతో కలిసి కొంచెం సేపు ఉపాధి హామీ పనిచేసి కూలీలతో ముచ్చటించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఏఎన్ఎంతో మాట్లాడి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పని ప్రదేశంలో అందుబాటులో ఉండేటట్లు చూస్తానని తెలియజే శారు.రాష్ట్రవ్యాప్తంగా గత మూడు నెలల నుండి ఉపాధి హామీ కూలీలకు డబ్బులు ప్రభుత్వం నుంచి అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, సత్వరమే వారి దినసరి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో దావూరి నాగమ ల్లేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగశ్రీ,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.







# పొట్టిశ్రీరాములు త్యాగనిరతి అజరామరం

**మొదటి పేజీ తరువాయి** మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

## అమరజీవి త్యాగం మరువలేనిది: నూకసాని బాలాజీ



ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం అమూల్యమైన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి ప్రాణ త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎపి మాలల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. విజయకుమార్, ఎపి ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాకేష్, దర్శి, వై పాలెం నియోజక వర్గాల ఇంచార్జీలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎరెక్షన్ బాబు, పలువురు, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వారసులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవిశంకర్, టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, శ్యామల కాశిరెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, బేరి పుల్లారెడ్డి, కె.నాగప్రసాద్, ఆర్యవైశ్య నాయకులు కె.మారుతీ కుమార్, కె.సత్యాలు, కె.సురేష్, ఐవి నారాయణ, వివిఆర్ మనోహరరావు, అనేక ప్రాంతాలనుండి వచ్చిన ఆర్య వైశ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలో కొత్త వారికి అవకాశం కల్పించాలి: సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నియామకం గతంలో పనిచేసిన వారికి తిరిగి అవకాశం కల్పించకుండా కొత్త వారికి అవకాశం కల్పించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ బుధవారం ఆయన ఒక ప్రకటనలో కోరారు. గతంలో పనిచేసిన వారికి తిరిగి మరలా ఆ పదవులను అప్పజెప్పకుండా ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వడం ద్వారా ఎస్సీ ఎస్టీ సమస్యలపై జిల్లాలో మెరుగ్గా పనిచేసేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రకాశం జిల్లాలో అత్యధికంగా ఎస్సీ జనాభా కలిగి ఉన్న జిల్లాగా పేరుఉందని దీనిలో మాదిగలు మాలల కన్నా 1లక్ష 70 వేల మంది అధికంగా ఉన్నారని, మాదిగలకి ఎక్కువ ప్రాధాన్యం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఉండే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పట్ల పూర్తి అవగాహన దళిత గిరిజనులపై అగ్రకులాలు చేసే దౌర్జన్యాలను అరికట్టడం, వారికి అండగా ఉండటం ప్రభుత్వం ద్వారా వారికి చేయూత కల్పించటం, రిలీఫ్ అందించే సమయాల్లో నిక్షపక్షపాతంగా వ్యవహరిస్తూ బాధితులు పక్షాన నిజాయితీగా నిలబడే వారిని సభ్యులుగా చేయడం ద్వారానే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆ విధంగానే జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ల ఎంపిక జరగాలని కోరుతున్నామని సుజన్ మాదిగ తెలియజేశారు.

# టిడిపి నూతన కమిటీలను త్వరగా పూర్తి చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల సెక్రటరీలు, క్లస్టర్ ఇంచార్జిలతో స్థానిక శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు నూతన మండల పార్టీ,గ్రామ పార్టీ, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలను, కెవిఎస్‌ఎస్‌లను త్వరగా పూర్తి చేయాలని నాయకులకు సూచించారు.




పార్టీలో ఏ పదవి కావాలన్నా కెవిఎస్ఎస్‌లో పేరు ఉంటేనే అర్హులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, మండవ జయంత్ బాబు, తేళ్ళ మనోజ్ కుమార్, సెక్రటరీలు వేల్పుల శ్రీనివాస రావు, అవనిగడ్డ శేషయ్య, ముత్తనపల్లి రామలింగం, తాటితోటి నరసింహారావు, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, క్లస్టర్ ఇంచార్జిలు గుమ్మడి సాయిబాబా, మద్దినేని చైతన్య, దేవబత్తిన ప్రసాద్, పాటిబండ్ల అజయ్, వివరం గోవింద్ తదితరులు పాల్గొన్నారు.




## సంగీతంలో వరల్డ్ రికార్డ్ నమోదు చేసిన విల్సన్

కర్లపాలెం, మేజర్ న్యూస్.బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలోని దుండివారిపాలెం పంచాయతీ లోని బిడారుదిబ్బ గ్రామానికి చెందిన కట్టుపల్లి విల్సన్ బాబు, ప్రత్యూష దంపతుల పెద్ద కుమారుడు కట్టుపల్లి జోయెల్ విల్సన్ సంగీతంలో వరల్డ్ రికార్డతో పాటు గిన్నిస్ బుక్ పేరు నమోదు చేసుకున్నాడు. గత 6 నెలల వ్యవధి కాలంలో అగస్టీన్ దండంగి సారధ్యంలో సంగీతం (క్రీ. బోర్డ్) లో మెలకువలు నేర్చుకున్నాడు. ఒకే సారి ప్రపంచం లో 18 దేశాల నుండి 1046 మంది సంగీత విద్వాంసులు ఒకేసారి మ్యూజిక్ ప్లే చేసి గిన్నిస్ లో పేరు లిఖిం చుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి కట్టుపల్లి జోయెల్ విల్సన్ పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు పొందుతున్నాడు.

## మంత్రి పార్ధసారధి షష్ఠిపూర్తి వేడుకల్లో కదిరి బాలకృష్ణ దంపతులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్ధసారధి షష్ఠిపూర్తి వేడుకల్లో కదిరి బాబురావు విద్యాసంస్థల కోశాధికారి, మంత్రి ముఖ్య కుటుంబ మిత్రుడు కదిరి బాలకృష్ణ దంపతులు పాల్గొన్నారు. మంగళవారం రాత్రి జరిగిన షష్ఠిపూర్తి మహోత్సవ వేడుకల్లో మంత్రి పార్ధసారథి శ్రీమతి కమలాలక్ష్మీ దంపతులను కదిరి బాల కృష్ణ, జయశ్రీ దంపతులు ఆశీర్వదించి షష్ఠిపూర్తి చేసుకున్న సందర్భంగా షష్ఠి పూర్తి శుభాకాంక్షలు తెలిపి భగవంతుని దయ, పెద్దల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ప్రశాంత జీవితం గడపాలని కోరుకుంటున్నట్లు కదిరి బాలకృష్ణ దంపతులు మంత్రి పార్ధసారధి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు బహుమతి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎం.బి.ఆర్ కళ్యాణ మండపం లో రాష్ట్ర ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీ రాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీ రాములు 125వ జయంతి ఉత్సవ వేడుకల సందర్భంగా కనిగిరి మానవతా శాఖ ఇంటర్‌లో టౌన్ ఫస్ట్, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విజేత విద్యార్థినులకు రూ.20వేలు నగదును జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కనిగిరి విజేత ఐ.ఐ.టి అండ్ నీట్ అకాడమీ విద్యాసంస్థలో విద్యాభ్యాసం చేస్తూ సీనియర్ ఇంటర్ నందు అత్యధిక రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన జి.కీర్తన, షేక్.నజ్మా, సయ్యద్ అస్మిన్‌లకు పారితోషకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మానవతా సంస్థ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, విజేత కళాశాల కరస్పాండెంట్ పి.అరుణోదర్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటి చేయటమే కూటమి ధ్యేయం

అమృతలూరు (భట్టిప్రోలు)మేజర్ న్యూస్:రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని వేమూరి శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. బుధవారం అమృతలూరు మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ యాంత్రీకరణ కింద విత్తన ఎదగొర్రులు, తైవాన్ స్ప్రేయర్లు,బండ్ ఫార్మర్,రోటోవేటరు,పవర్ టిల్లర్ మొదలైన పరికరాలను రాయితీపై ఎమ్మెల్యేఆనంద బాబు రైతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృతలూరు మండలం మొత్తం మీద వివిధ పరికరాల క్రింద 49 అప్లికేషన్ లకు సంబంధించి మొత్తం రూ 24,49,380 లు విలువ కలిగిన పరికరాలకు గాను, వ్యవసాయ శాఖ రాయితీ రూ.9,74,550 లు ఇవ్వడం జరిగింది.వీటిలో అమృతలూరు గ్రామం క్రింద రూ35,000 లు,తురు మెళ్ళ గ్రామానికి రూ1,38,350



లు రాయితీ ఇవ్వటం జరిగిందన్నారు. మండలం మొత్తం మీద ఎస్సీ కేటగిరీలో ఆరుగురు రైతులకు గాను రూ 1,24,000 రూ రాయితీపై పరికరాలు అందజేయడం జరిగిందన్నారు.వీటిలో 17 విత్తన గొర్రులు,ఏడు కల్టివేటర్లు,రెండు బండ్ఫార్మర్లు,19 తైవాన్ స్ప్రేయర్లు,ఒక రోటవేటరు,ఒక పవర్ టిల్లరు,ఒక బ్రష్ కట్టర్ అందజేయడం జరిగిందన్నారు.



## ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బిఎన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో మర్రిచేట్టు దగ్గర సంతనూతలపాడు నియో జకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకొని వారి దగ్గర నుండి వినతి పత్రాలను ఎమ్మెల్యే విజయ్ కుమార్ స్వీకరించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో శాశ్వత నీటి పరిష్కారం చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో శాశ్వత నీటి పరిష్కారం ఏర్పాటు చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా కు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ వినతి పత్రం అందజేశారు. కనిగిరి మున్సిపాలిటీ మొట్టమొదట గ్రామపంచాయతీగా తదుపరి నగర పంచాయతీగా ప్రస్తుతం మున్సిపాలిటీగా మార్పు చెంది ఉన్నది కానీ, అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నదన్నారు .కనిగిరి మున్సిపాలిటీ జనాభా సుమారు 50 వేల పైచిలుకు కలిగి ఉండగా కనిగిరి మున్సిపాలిటీ ప్రాంతంలో నీటి సదుపాయం లేనందున ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. గతంలో ప్రభుత్వం నుండి నీటి సరఫరాకు ఏఎస్‌సి గ్రాంట్ మంజూరు చేశారని కానీ కొంతకాలంగా సదరు గ్రాంటును నిలుపుదల చేసిన




కారణంగా ప్రస్తుతం నీటి సరఫరాకు జనరల్ ఫండ్ నుండి డబ్బులు ఖర్చు చేయబడుచు ఉన్నది. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం మొత్తం నీటి సరఫరాకే సరిపోతున్నదని అందువలన కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేక పోవుచున్నదన్నారు. ఏఎస్‌సి గ్రాంటు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

## సూర్యలంక సముద్రతీరంలో డ్రోన్లతో నిఘా: ఎస్పీ



బాపట్ల మేజర్ న్యూస్: సముద్ర తీరంలో నిఘా కోసం, యాత్రికుల భద్రత నిమిత్తం డ్రోన్ లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బుధవారం సూర్యలంక సముద్ర తీరంలోని భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రోన్ ఎగురవేసి సూర్యలంక సముద్ర తీర పరిసరాలను పరిశీలించారు. విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి, గజ ఈతగాళ్లకు విధి నిర్వహణలో పాటించవలసిన మెళకువలను తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.సముద్రంలో నిర్దిష్ట లోతు దాటి లోపలకి వెళ్లకుండా యాత్రికులను అప్రమత్తం చేస్తూ జెండాలు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. యాత్రికులు బీచ్ పరిసరాల్లో వ్యవహరించవలసిన తీరును గురించి వివరిస్తూ సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావున ఎక్కువ సంఖ్యలో యాత్రికులు సూర్యలంక సముద్రతీరానికి విహారయాత్రలకు వస్తుంటారన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని సముద్రంలో లోతుకు వెళ్తున్న యాత్రికులను అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ ఉండాలన్నారు. గజఈతగాళ్లు, పోలీస్ సిబ్బంది లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్ లను ధరించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా యాత్రికులు అనుకోకుండా ప్రమాదానికి గురైతే వేగంగా స్పందించి సముద్రంలోకి వెళ్లి వారిని రక్షించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యాత్రికులను ఉద్దేశించి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ పర్యాటకంగా ఎంతో ప్రఖ్యాతి గాంచిందన్నారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంట బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## రైతు ప్రయోజనాలుపై అవగాహన కల్పించాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: నీటి తీరువా చెల్లింపులతో కలిగే బహుళ ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రెవెన్యూ అంశాలపై ఆర్ డి ఓ లు, తహసిల్దార్లతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. రైతులను చైతన్యపరచి నీటి తీరువా వసూలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 3.30 లక్షల మంది రైతులు నీటి తీరువా పరిధిలోకి వస్తున్నారని చెప్పారు. వీరి నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం, గత బకాయిలతో కలిపి నీటి తీరువా రూ.15.46 కోట్లు వసూలు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రూ.2.26 కోట్లు మాత్రమే వసూలు చేయడమేమిటని అధికారులను ప్రశ్నించారు. ఆర్ డి ఓ లు, తహసిల్దార్ ల పర్యవేక్షణ లోపంతోనే పన్ను వసూలు జరగడం లేదన్నారు. నీటి తీరువాపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతిరోజు తహసిల్దార్లతో ఆర్డీవోలు సమీక్షించాలన్నారు. రైతుల నుంచి రెవిన్యూ అధికారులు వసూలు చేసే నీటి తీరువాను కడా కు పంపాల్సి ఉందన్నారు. అలా పంపిన సొమ్మునే తిరిగి పంటల కాల్వల అభివృద్ధి, మరమ్మతులు, పూడిక తీత పనులకే ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. రైతుల సంక్షేమం కొరకే ఆ నగదును వినియోగిస్తుందనే



విషయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రైతులను చైతన్యపరిచి నీటి తీరువా వసూలు చేయాలన్నారు. 180 గ్రామాల రైతుల వివరాలు వీఆర్వో లాగిన్ నుంచి ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. ఉపతహసిల్దార్ లాగిన్ నుంచి మరో 68 గ్రామాల రైతుల వివరాలు ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. బాపట్ల, వేమూరు, అమృతలూరు, భట్టిప్రోలు, రేపల్లె, నగరం, చీరాల, పర్చూరు, కారంచేడు, చిన్నగంజాం మండలాలలో తీరువాక వసూలు చాలా తక్కువగా ఉందన్నారు. నివాస భూమి లేని పేదలందరికీ ఇంటి స్థలం పంపిణీకి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కలెక్టర్ చెప్పారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలకు ఆర్థిక చేయూత



**గృహ నిర్మాణ ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం**

**అదనపు ఆర్థిక లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలి**

**అర్బన్ హౌసింగ్ కాలనీని సందర్శించిన కలెక్టర్**

కనిగిరి, మేజర్‌న్యూస్: గృహ నిర్మాణ లబ్ధిదారులకు యూనిట్ విలువ రూ. 1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, పివిటిజి ఆదివాసి గిరిజనులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తోందని, లబ్దిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటికలసాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం కనిగిరి మున్సిపల్ పరిధిలోని అర్బన్ హౌసింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, స్థానిక శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణాల పురోగతి వివరాలను హౌసింగ్ శాఖ అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ అర్బన్ హౌసింగ్‌కాలనీలో 1390ప్లాట్స్ వేయగా, 544మందికి ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని, అందులో 128 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, మిగిలిన ఇల్లు నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, లబ్ధిదారులతో మాట్లాడుతూ గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ. 1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీలకు అధనంగా రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, పివిటిజి ఆదివాసి గిరిజనులకులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్రప్రభుత్వం అదనంగా అందిస్తోందని తెలిపారు. లబ్దిదారులందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటికల సాకారం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఏపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫూర్, ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఎంపిడిఓ, తహసీల్దార్, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ఉన్నారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి






దర్శి, మేజర్‌న్యూస్: మహా పురుషుడు, పొట్టి శ్రీరాములు పూర్వీకుల జన్మస్థలమైన కనిగిరిలో ఆయన 125వ శతజయంతి వేడుకలు జరుపుకోవడం ఆ వేడుకలలో నేను పాల్గొనడం నాకెంతో గర్వంగా ఉందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని, స్వాతంత్ర్య సమరయోధుడు జతిన్‌దాస్ తరువాత అత్యంత సుదీర్ఘ కాలం నిరాహారదీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక్కరేనని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తిరిగి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర పునర్ నిర్మాణానికి బాటలు వేస్తున్నారన్నారు. జిల్లా ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు కోట హనుమంతరావు, నియోజకవర్గంలోని ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మనోధైర్యం పెంచుకోవాలి

**రాష్ట్ర కేజీబీవీ సెక్రెటరీ దేవానంద రెడ్డి**



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: విద్యార్థి విద్యార్థులలో మనోధైర్యం పెంచుకున్నప్పుడే అది సాధ్యపడుతుందని రాష్ట్ర కేజీబీవీ సెక్రెటరీ డి.దేవానంద రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జరుగుమల్లి మండలం ఉన్న కేజీబీవీ పాఠశాలలో పరీక్షలు మార్కులే జీవితమా అనే కార్యక్రమం ఆ పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్.స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కేజీబీవీ సెక్రెటరీ డి.దేవానందంరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి స్ఫూర్తిని తీసుకొని జీవితంలో మార్కులే జీవితం కాదని ఏ పరీక్షలోనైనా జయాపజయాలు సహజమని మార్కులను కీలమానంగా తీసుకుని ఒత్తిడిని గురికావద్దని ఆయన తెలిపారు. మే నెలలో జరిగే పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించాలని పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు పొందాలని మరోసారి గుర్తు చేశారు. కార్యక్రమంలో జిసిడిఓ అధికారి హేమలత, ఎంఈఓ 2 డోల శ్రీనివా సులు, హెల్త్‌అధికారులు అనిల్‌కుమార్,పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ ఇమాం సాహెబ్ నియామకం

**ఎమ్మెల్యే కందులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఇమాంస**



పొదిలి,మేజర్‌న్యూస్: ఆది నుండి తెలుగు దేశం పార్టీని నమ్ముకుని, పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసిన మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్‌కు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆశీస్సులతో కష్టానికి తగ్గ ఫలితం దక్కింది. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఏఎంసి స్థానాల్లో పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మాజీ ఎంపీటీసీ, ప్రజా వైద్యులు డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్ నియమితులయ్యారు. ఈ ప్రకటనతో మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఆకట్టుకున్న 'విజయ దశమి' నాటకం

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగునాటకరంగ దినోత్సవం అనగా కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా శ్రీ కళా ప్రకాశం ఒంగోలు వారు ప్రదర్శించిన 'విజయదశమి'పౌరాణిక పద్యనాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. భారతంలో ఉత్తర గోగ్రహణ ఘట్టాన్ని ఇతివృతంగా ఉన్న ఈ నాటక రచనను స్వర్గీయ చిలమకూరి వెంకట కృష్ణమూర్తి చేయగా దర్శకత్వంను చిట్టా వెంకట శివప్రసాద్ నిర్వహించారు. ఇందులో నటీనటులు అర్జునుడిగా బాచిన సుబ్బయ్య దుర్యోధనుడిగా జి వెంకట్రామయ్య బృహన్నలగా (రిమ్స్)బాబురావు భీష్ముడుగా బ్రహ్మయ్య ద్రోణుడిగా పిచ్చయ్యపంతులు అశ్వద్ధామగా పి.శ్రీనివాసులురెడ్డి కర్ణుడిగా ఎం.జయరాం సుశర్మగా బాలగురవయ్య దుశ్శాసనుడిగా ధేనువకొండ సుబ్బయ్య ఉత్తరుడుగా జి.సుబ్బారావు, నిరుత్తరుడుగా అంగలకుర్తి ప్రసాద్, ఉత్తరగా తమ నటనతో ప్రేక్షకులను విశేషంగా అలరించారు. ఈ కార్యక్రమానికి సంగీతం హార్మోనియం షేక్ సుభాని, కీబోర్డ్ శ్రీ ఎస్కే బాబు తబలా కే.శ్రీనివాసులు అందించారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



ముండ్లమూరు, మేజర్ న్యూస్:అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు అమర శ్రీరామమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు అమరా నాగబాను ప్రకాష్ రావు, గార్లపాటి సత్యనారాయణ, గార్లపాటి కృష్ణ, మిత్తింటి పుల్లారావు, పొట్టి శ్రీరాములు మేనల్లుళ్లు గునుపూడి సత్యనారాయణ, గునుపూడి సురేష్, గునుపూడి హనుమంతరావు, తెల్లకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాకు వన్నె తెచ్చిన సాహితీవేత్తలు అరుణ, అంకమ్మరావులు: మేయర్


ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశ్వావసు ఉగాది సందర్భంగా మన ప్రకాశం జిల్లాలో సాహిత్య రంగంలో ప్రముఖులైన నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, కళామిత్రమండలి సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఇటీవల ఉగాది పురస్కారాలను అందుకున్న శుభసందర్భంగా ఒంగోలులోని ప్రముఖ సాహితీ సంస్థలన్నీ సంయుక్త నిర్వహణలో వారిరువురినీ ఘనంగా సత్కరించాయి. స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఒంగోలు నగరమేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. .నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ గారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆమె మాట్లాడారు. ఈ సత్కారానికి సారథులుగా శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు,యు.వి.రత్నం,ఎమ్.సూర్యకుమారి,పోతుల పెదవీర నారాయణ, మిడసల మల్లికార్జునరావు, వి.ఝాన్సీదుర్గ, గుంటూరు సత్యనారాయణ,మేకల కొండయ్య, కల్లూరి శ్రీనివాసరావు, రంగుల సంధ్య,ఆళ్ళ వెంకటేశ్వర్లు, బోను దుర్గా, డా.మున్నంగి రాజకుమారి, పరాంకుశం కృష్ణవేణి, ఓరుగంటిప్రసాద్ తదితరులు వ్యవహరించారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యశించాలి: డిఎస్పి



దర్శి,మేజర్‌న్యూస్:విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దర్శి డి.ఎస్.పి బి.లక్ష్మి నారాయణ కోరారు. ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఆలిండియా కంపిటిషన్‌లో శ్రీచైతన్య విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచారు. ఈ పోటీ లో ప్రతిభ కనపరిచిన శ్రీ చైతన్య పాఠశాలలో నాలుగోవ తరగతి చదువుచున్న విద్యార్థి అభిరామ్‌కు లాప్‌ట్యాప్‌ను, 8వ తరగతి చదువుచున్న హేమంత్‌రెడ్డికి ట్యాబ్‌ను డి.ఎస్.పి అందచేశారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, డి.ఎస్..పి లక్ష్మి నారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యం అంజయ్య, ఆర్‌ఐ అనిల్, ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, కో ఆర్డినేటర్ వీరంజనే యులు, వైస్ ప్రిన్సిపాల్ ఖాదర్ బాషా, సి.బ్యాచ్ ఇంచార్జ కవిత, డీన్ రామచంద్రరావు, ప్రైమరీ ఇంచార్జ్ ప్రభావతి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## మొక్కజొన్న, బొప్పాయి రైతులకు తీవ్ర నష్టం



దర్శి, మేజర్‌న్యూస్: ఈదురు గాలులు, అకాల వర్షాలతో ఈ యాడది బొప్పాయి, మొక్క జొన్న సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్ట పోయారు. దర్శి, ముండ్ల మూరు మండలంలో మొక్క జొన్న, బొప్పయి బోర్లు కింద విస్తారంగా సాగు చేశారు. మొక్కజొన్న ఈదురు గాలులతో సగానికి విరిగిపోయింది. దీనితో మరో నెల రోజులు పాటు మొక్క ద్వారా కండెకు అందాల్సిన ఆహారం నిలిచి పోతుంది దీని వలన కండెలో తాలు గింజలు ఎర్పడే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు సగానికి విరిగిన చెట్ల నుండి కండెలు కోయాలంటే ఖర్చులు పెరుగుతాయాని రైతులు అంటున్నారు. ఈదురు గాలులకు బొప్పాయి చెట్లు విరిగిపోయాయి. బొప్పాయి రైతులకు ఒక్కరూపాయ కూడా రాదని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఆరు గాలం కష్ట పడి చేతి కందే సమయంలో ఈదురు గాలులతో పంట నేల పాలు అయ్యిందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల


# శ్రీరంగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎరిక్షన్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం లోని పెద్ద దోర్నాల కర్నూల్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరంగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ రంగా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ కాశీరావు, డాక్టర్ లావణ్యలు గూడూరి ఎరిక్షన్ బాబుకు పూల బొకే అందించి శాలువతో సన్మానించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఎంతో కష్టపడి చిన్న వయసులోనే డాక్టర్ వృత్తిని



చేపట్టి పేదలకు సహృదయం తో సేవ చేయాలనే సదుద్దేశంతో శ్రీరంగా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను స్థాపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ కాశీరావు మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలని ఆలోచనతో ఈ డాక్టర్ వృత్తిని స్వీకరించడం జరిగిందని. పేదలకు అందుబాటులో ఉంటూ లాభాపేక్ష లేకుండా స్వచ్ఛమైన వైద్య సేవలను అందిస్తామని డాక్టర్ కాశీ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం టి.ఎన్. టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, బట్టు విద్యా సంస్థల అధినేత బట్టు రమణారెడ్డి, దేవయ్య, మైనార్టీ నాయకులు ఎస్కే మాబు, తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, శివారెడ్డి, తాతి రెడ్డి, కటికల దానం, డాక్టర్ వైద్య సంజీవ్, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ రాజీవ్, డాక్టర్ మాధవయ్య, డాక్టర్ విజయ్, డాక్టర్ ప్రసాదు, డాక్టర్ బాలాజీ, శ్రీరంగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదో ర్నాల్లో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు సందర్భముగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఎస్కే మాబు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, రావికింది నరసింహారావు, అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, చిట్టె శివారెడ్డి, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, మాజీ జెడ్పిటిసి జంగిల్ పిచ్చయ్య, కటిక దానం తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడపై అవగాహన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని వద్దినేనివారిపాలెం గ్రామంలో బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఆ సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రంలో ఇస్తున్న పౌష్టికాహారం ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని మరోసారి గుర్తు చేశారు. తమ పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించి ఇక్కడ విద్యతోపాటు ఆటల పాటలతో మధ్యాహ్నం భోజనం కూడా ఈ అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా కిశోర బాలికలు యుక్త వయసులో శరీరంలో వచ్చే మార్పులు గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 సంవత్సరం నుండి 50 సంవత్సరాల వయసు వరకు ఉన్న ఎస్సీ అభ్యర్థులు రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఈనెల 14వ తేదీ నుండి మే నెల 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఓ.బియంయంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకోవాల్సిన వారు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము, కులం సర్టిఫికేట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, పాస్ ఫోటోస్ తీసుకువెళ్ల వలసిందిగా తెలిపారు. పూర్తి సమాచారం కోసం మీ పరిధిలో ఉన్న సచివాలయాలను సంప్రదించి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు.

## నూర్‌బాషా (దూదేకుల) ముస్లింలపై వివక్ష తగదు




తర్లుపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి సాంప్రదా యబద్ధమైన ఓటు బ్యాంకుగా నూర్‌బాషా, దూదేకుల ముస్లిం కులస్తులకు నామినేటెడ్ పదవు లలో తీవ్రమైన అన్యాయం జరుగు తుంది. ముస్లిం మైనారిటీలలో ఒక బలమైన వర్గముగా ఉన్న నూర్ బాషా, దూదేకుల ముస్లింలకు ఇవ్వకుండా తెలుగుదేశం ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ముస్లింలలోని ఒకే వర్గానికి కేటా యించి కనీసం ఒక్క పదవి కూడా నూర్‌బా షాలకు కేటాయించకుండా అన్యాయం చేసింది. ఎలా ఉందంటే అయినవాళ్లకు ఆకుల్లోనూ కానీ వాళ్లకు కంచాల్లోనూ వడ్డించినట్లుంది జరుగుతున్న తీరు. నాలుగు ఎమ్మెల్యే సీట్లు, ఒక మంత్రి పదవి, ఒక ప్రభుత్వ సలహాదారు, వక్ఫ్ బోర్డ్ రాష్ట్ర చైర్మన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, హజ్ కమిటీ చైర్మన్ మరికొన్ని కార్పొరేషన్ ల మొత్తం డైరెక్టర్లు బీసీ ఈ లో ఉన్న ఒకే వర్గం ముస్లింలకు ఇచ్చి నూర్‌బాషా ముస్లింలకు ఒక్క నామినేటెడ్ పదవి కూడా ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం జరిగింది. ముస్లిం మైనార్టీలకు కేటాయించే కార్పొరేషన్లలో మూడు కార్పొరేషన్లను నూర్ బాషా ముస్లిం లకు ఇవ్వాలని కోరుతున్నాము. మిగిలిన మైనార్టీ కార్పొరేషన్లలో కనీసం 30 శాతం మందిని డైరెక్టర్లుగా నియమించాలని విన్నవించుకుంటున్నామన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని మాల ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ పేర్కొన్నారు. టంగుటూరులో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంటులో ఆమోదం తెలిపిన తర్వాతే ఎస్సీ వర్గీకరణ చేయాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసి, అదే తీర్పును మార్చి వేసి రాష్ట్రాలు చేసుకునే హక్కు ఉందని సుప్రీంకోర్టు చెప్పటం రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ ఇచ్చినప్పటికీ తాము న్యాయ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ ఆపివేస్తా మని తెలిపారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా ఎస్సీలో ని పేదవా రిని గుర్తించి వారికి ప్రత్యేక ప్రోత్సాహాలు ఇచ్చి అభివృద్ధి పరచాలని చెప్పిన ప్పటికీ రాష్ట్రాలు వర్గీకరణ చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేశారని ప్రభుత్వాన్ని దుయ్య బట్టా రు. కార్యక్రమంలో నాయకులు పులగర కృష్ణ య్య, తులిమిల్లి ప్రశాంత్ కుమార్, తులిబిల్లి క్రాంతి, కసుకుర్తి శ్రీనివాసరావు, దేవా, విజ్ఞాన్ శ్రీను, పేరయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం టి.ఎన్.టి.యు.సి ఒంగోలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన జీవితాన్ని పణంగా పెట్టి 56 రోజుల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పడ్డానికి ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగిందన్నారు. కాబట్టి నేటి యువతరం ఆయన ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వయంశక్తితో జీవనోపాధులు మెరుగుపరచుకోవాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: మహిళలు స్వయం శక్తితో జీవనోపాదులు మెరుగు పరచుకోవాలని ఎంపీడీఓ బి. సింగయ్య అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా అద్దంకి మండలం, పురపాలక సంఘం ద్వారా రెండు వేర్వేరు శిక్షణా శిబిరాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండల పరిషత్ పరిధిలోని 26 గ్రామాల్లో 144 మంది, పురపా లక సంఘంలోని 20 వార్డుల్లో 144 మందిని తొలివిడత శిక్షణకు ఎంపిక చేశారు. మూడు నెలల పాటు శిక్షణ జరుగుతుందని, కనీసం 70శాతం హాజరు నమోదు అయిన వారికి మాత్రమే బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టుమిషన్ అందించడం జరుగుతుందని ఎంపీడీవో చెప్పారు. పట్టణం లోని కొత్తపేట ప్రాథమిక పాఠశాల వద్ద కేంద్రం ప్రారంభించారు. అలాగే ఆరవ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరాన్ని పురపాలక మేనేజరు వి శ్రీదేవి ప్రారంభించారు. కార్యక్రమాల్లో బీసీ కార్పొరేషన్ జిల్లా సమన్వయకర్త ఎం. బ్రహ్మాన ందం, వార్డు కౌన్సిలర్లు అత్తులూరి రమేష్ బాబు, కంపా రజని, జాకీరా, తెదేపా నేతలు మాగులూరి గోపాలకృష్ణ 'రంగిశెట్టి సాంబశివరావు (లహరి) తదితరులు పాల్గొన్నారు.

## వేట విరామ భృతికి దరఖాస్తులు ఆహ్వానం



బాపట్ల, మేజర్‌న్యూస్: 18-04-2025న వేట విరామ భృతికి సంబంధించి మత్స్యశాఖ సిబ్బంది సంబంధిత ఫిష్ ల్యాండింగ్ సెంటర్ లో ఎన్యుమరేషన్ ప్రక్రియ నిర్వహించనున్నారు. కావున బోటు యజమానులు వారి కాలశితతో హాజరై బోటు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బోటు లైసెన్సు సర్టిఫికెట్, బోటు యజమాని సిబ్బంది ఆధార్ కాపీ, బ్యాంక్ పాస్ పుస్తకము మొదటి పేజి సంబంధించి ధృవపత్రాలు వెంట తెచ్చుకోవాలని కోరారు జిల్లా మత్స్యశాఖ అధికారి కే శ్రీనివాస్ నాయక్. (గమనిక: బ్యాంకు అకౌంట్ నెం., ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ స్పష్టంగా సమర్పించవలెను)

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రమేష్ ఎన్నిక



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలం లోని చీరాల రూరల్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం బార్ అసోసియేషన్ ఛాంబర్లో ఉత్కంఠంగా జరిగింది. గత రెండు పర్యాయాలుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక అయ్యి మూడోసారి కూడా అధ్యక్షులుగా ఎన్నిక అవటం పట్ల పలువురు న్యాయవాదులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ నేపథ్యంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా గౌరవ రమేష్, వైస్ ప్రెసిడెంట్‌గా బి.విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీగా ఎం.రవి కుమార్, ట్రెజరర్‌గా ఎస్.రామ కోటేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ ఎస్.కోటేశ్వరరావు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## పంటలు పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో మంగళ వారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంట లను మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ పరిశీలించారు. బుధవారం మండలంలోని చెన్నపునా యునిపల్లె, డిజిపేట, రేగులచెలక గ్రామాల్లో పర్యటించిన వ్యవసాయ అధికారులు వరి, నువ్వుల పంట లను పరిశీలించి ప్రస్తుతం వరికోత దశ నూర్పిడి దశలో ఉన్నందున నీళ్లు నిలబడకుండా బయటికి పంపించాలని వరిధాన్యం తడిసినట్లయితే ఉప్పు వరితుక కలిపి ధాన్యాన్ని ఆరబెట్టాలని గింజలు మొలకెత్తకుండా ఉంటాయని రైతుల కు ఏవో సూచి ఓంచారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంపత్ కుమార్, ఎఇఓ పి.శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది యం.వెంక టేశ్వర్లు, అనూష, చిరంజీవి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పెద్ద బాషాకు ఎమ్మెల్యే నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నల్లబండ బజారులో స్వర్గస్తులైన టీడీపీ పార్లమెంట్ నాయకులు షేక్ పెద్ద బాషా మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు మెరుగుపడాలి



**ప్రసవాల సంఖ్య పెరగాలి, ప్రజలకు బాధ్యతగా వైద్యం అందించాలి**

**ప్రత్యేక సమీక్షలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాక్టర్లు మెరుగైన సేవలు అందిస్తూ వాటికి ఐకాన్‌గా నిలవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. వైద్య శాఖపై బుధవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంతో పోల్చితే ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. అయితే దీనిని మరింతగా ముందుకు తీసుకు వెళ్లాల్సి ఉందని, ప్రైవేటు ఆసుపత్రులతో పోటీపడి పని చేయాలని వైద్యులను ఆదేశించారు. ఈ దిశగా తమ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందితో ప్రతివారం సమీక్షిస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలు, హైరిస్క్ కేసులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయటం, తద్వారా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం నుంచి వచ్చే ఆర్థిక ప్రయోజనాన్ని పొందటం, బరువు తక్కువ పిల్లల జననం, ఇలాంటి పిల్లల ఆరోగ్య పరిస్థితిని బాలింతల ఇళ్లకు వెళ్లి పారామెడికల్ సిబ్బంది నిరంతరం గమనించడం, మాతా – శిశు మరణాలు, వ్యాక్సినేషన్, దోమల వలన కలిగే వ్యాధులు, వేసవి దృష్ట్యా వచ్చే మూడు నెలల పాటు వడగాలుల వలన ప్రాణ నష్టం జరగకుండా చూసేలా కార్యాచరణ ప్రణాళిక రూప కల్పన తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఈ దిశగా మెడికల్ ఆఫీసర్లు దృష్టి సారించాలని దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో డీ.ఎం.హెచ్.వో వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీ.ఎం.హెచ్.వోలు, ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, డీ.ఐ.వో పద్మజ, మండల మెడికల్ ఆఫీసర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వామ్మో.. పొదిలి మండలంలో డెంగ్యూ కేసు నమోదు

**డెంగ్యూతో మాజీ సర్పంచ్ మృతి**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన**

**అప్రమత్తమైన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది**



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏలూరు గ్రామ సర్పంచి ధర్మవరపు సుబ్బారావు గత కొంతకాలంగా డెంగ్యూతో బాధపడుతూ గత శనివారం మృతి చెందారు. వివరాల్లోకి వెళితే ఏలూరు మాజీ సర్పంచ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు మెరుగైన వైద్యం కోసం విజయ వాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. సుబ్బారావు ఆరోగ్యం క్షీణించి గత శనివారం మృతి చెందారు. అయితే ఆయన డెంగ్యూ వ్యాధితో మృతి చెందినట్లు బుధ వారం వైద్యులు నిర్ధారించారు. దీంతో ఒక్కసారిగా పొదిలి మండల ప్రజలు ఉలిక్కిపడ్డారు. వైద్యఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమై గ్రామంలో రక్త నమూనాలు సేకరిస్తున్నారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

## లోటుపాట్ల గుర్తింపునకు సామాజిక తనిఖీ

**సామాజిక తనిఖీ ప్రజావేదికలో డ్వామా పీడీ జోషఫ్‌కుమార్**



చీమకుర్తి, మేజర్‌న్యూస్:ఉపాధిహామీ పథకంలో అవకతవకలు, లోటు పాట్లు గుర్తించేందుకే ప్రతి సంవత్సరం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నామని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జి.జోషఫ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో సామాజిక తనిఖీలో భాగంగా చీమకుర్తి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో జరిగిన పనులకు సామాజికతనిఖీ నిర్వహించారు. కొన్ని పంచాయితీలలో మస్టర్ల విషయంలో తప్పులు జరిగాయని, అందుకుగాను రూ.67,052 రిక వరీకి ఆదేశించారు. దస్త్రాలు సక్రమంగా నిర్వహించని వారికి రూ.1,000ల చొప్పున రూ.29,000లు జరిమానా విధించారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ వారు ఒక పనికి సంబంధించి రూ.1,11,384లు రికార్డు అందజేసి ఉండలేదు.ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు,ఇంచార్జి ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు, ఇవోఆర్డి పి. అజిత, ఉపాధి హామీ పథకం ఏపీఓ ఎం.రాఘవ, పంచాయితీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, సోషల్ ఆడిట్ అధికారులు మరియు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులు, వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో అనేక గ్రామాలలో కురిసిన అకాల వర్షాలు ఈదురు గాలికి బొప్పాయి, మిర్చి,మొక్కజొన్న, వరి, పొగాకు, దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని మండల రైతు సంఘం నాయకులుపంట ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, ఎస్కే మీరావలి, గంగినేని సత్యనారా యణ అన్నారు. రైతు సంఘము గ్రామాలను సంద ర్శించి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మేము లక్షల్లో పెట్టుబడి పెట్టి ఈ వర్షం వల్ల పూర్తిగా నష్టపోయాము అని, మాకు ప్రభుత్వం సహాయం చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు. పైపరిస్థితులు రీత్యా మండలంలో దెబ్బతిన్న బొప్పాయి మిర్చి వరి మొక్కజొన్న పంటలకి నష్టపరిహారం ఇప్పించి అలాగే వైట్ బార్లు పొగాకు కు గిట్టుబాటు ధరలు కల్పించి కొనుగోలు జరిగేటట్టు చూడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముండ్లమూరు మండల కమిటీ ఈ విషయాన్ని మండల వ్యవసాయ అధికారి ఏవోకి వినతి పత్రం అందజేసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడపాటి హనుమంతరావు, రాజా రమేష్, వెల్లంపల్లి ఆంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలసిన ఆర్యవైశ్యులు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: ముండ్లమూరు ఎస్ఐ కె.కమలాకర్‌ను మండల ఆర్య వైశ్యులు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఎస్ఐను మండల ఆర్యవైశ్య సంఘము అధ్యక్షుడు అమర శ్రీరామమూర్తి జిల్లా ఉపాధ్యక్షుడు అమరా నాగ భాను ప్రకాష్ రావు, గార్లపాటి సత్యనారాయణ, గార్లపాటి కృష్ణ, మిత్తింటి పుల్లారావు, పొట్టి శ్రీరాములు మేనల్లుళ్ల గునుపూడి సత్యనారాయణ, గునుపూడి సురేష్, గునుపూడి హనుమంతరావు తదితరులు కలిశారు. అనంతరం ఎస్ఐను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## సచివాలయాన్ని ఎంపిడిఓ తనిఖీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద గొల్లపల్లి సచివాలయను ఆకస్మిక తనిఖీ చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగ సుబ్బరాయుడు అనంతరం రికార్డును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రీసర్వే జరిగే గ్రామాల్లో పనులను వెంటనే పూర్తి చేయాలని తెలియజేశారు. సచివాలయ పరిధిలోని గ్రామాల్లో శానిటేషన్ సిబ్బంది, అంగ న్వాడి ఆశ వర్కర్లు వారి పనితీరును గ్రామాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాళ్ళ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సర్వేల వివరాలపై సమీక్షించారు.

## ప్రభుత్వ న్యాయవాదిని సన్మానించిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టిన షేక్ షబ్బీర్ ను బుధవారం టిడిపి పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్ , మాజీ ఎంపిటిసి గాలి ముట్టి నరసింహారావు, ప్రముఖ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, టిడిపి నాయకులు బొడ్డు సుబ్బయ్య, షేక్ షబ్బీర్, ముల్లా పండు గౌస, రమేష్ ,న్యాయవాది రమణ కిషోర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంత రం కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు ప్రముఖ న్యాయవాది షేక్ షబ్బీర్ ప్రభుత్వ న్యాయవాదిగా నియమించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

## నేడు డయల్ యువర్ డిఎం



పొదిలి, మేజర్‌న్యూస్: ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉత్తర్వుల మేరకు గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ వి శంకరరావు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు, ప్రజలు వినియో గించుకొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించి డిపో అభివృద్ధికి పాటుపడాలని కోరారు. విలువైన సలహాలు, సూచనలు తెలియజేసేవారు డిపో మేనేజర్ సెల్ 9959225700నకు ఫోన్ చేసి చెప్పాలన్నారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



పొదిలి, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం శ్రీనివాసులు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మిలు కోరారు. బుధవారం స్థానిక పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి పొగాకు రైతులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది పొగాకు పండించేందుకు ఖర్చులు ఎక్కువయ్యాయని రైతులు తెలిపారు. అయితే వ్యాపారులు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. అనంతరం గిట్టుబాటు ధరపై పొగాకు బోర్డు అధికారులతో మాట్లాడారు. పొగాకు రైతు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషి చేస్తానని రైతులకు వారు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగుండ్ల శ్రీనివాసులు, రాష్ట్ర యువమోర్చా ఐటీ కన్వీనర్ జీవీ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కూకట్ల నాగేశ్వరరావు, జిల్లా కన్వీనర్ సూర్య ప్రకాష్ రావు, బిజెపి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా, పందిటి మురళి, పువ్వాడ నారాయణ, అంజి, వెంకట్. ఆక్షన్ సూపర్డెంట్ గిరిరాజ్ కుమార్ పొగాకు బోర్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొనకనమిట్ల మండల సర్వసభ్య సమావేశం

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ పు హాలులో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సమావేశం ఉదయం 10. 30 నుంచి ప్రారంభమవుతుందని, ముఖ్యంగా తాగునీటీ సమస్యతో పాటు ,వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరుకావాలని కోరారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి: డిఇఓ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని ఆ విధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ఈతముక్కల ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని డిఇఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని తెలియజేశారు. ఈతముక్కల క్లస్టర్ స్థాయిలో ఎన్రోల్మెంట్ పెరుగుదల కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఉపాధ్యాయులు అందరూ శ్రమించి వచ్చే అకాడమిక్ ఇయర్లో పూర్తిస్థాయిలో విద్యార్థులు బడిలో ఉండే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈతముగల కష్టంలో ఉన్న స్కూల్స్ అన్నిటికీ టిఎల్ఎం మెటీరియల్ అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో కిరణ్ కుమార్ ఎంఈఓ పద్మావతి, హెచ్ఎం చించు పున్నయ్య, ఒంగోలు ఎంఈఓ కిషోర్ బాబు, డిసిబి ఎం. శ్రీనివాసరావు, స్కూల్ సిబ్బంది క్లస్టర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేసుల ఛేదనలో పోలీసులతో ధీటుగా జాగిలాలు

### – పోలీస్ డాగ్ స్క్వాడ్‌ను పరిశీలించిన ఎస్పీ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గల డాగ్ స్క్వాడ్ యూనిట్‌ను జిల్లా ఎస్పీ సందర్శించి, డాగ్ స్క్వాడ్ యూనిట్ పరిసరాలను, అక్కడ ఉన్న వివిధ జాగిలాలను, వాటి గదులను, అందించే ఆహారాన్ని, వాటికి ఉపయోగించే వివిధ రకాల పరికరాలను పరిశీలించారు. జాగిలాలకు సంబంధించిన పలు విషయాలు గురించి డాగ్ హ్యాండ్లర్స్ ఎస్పీకి వివరించారు. జాగిలాల ఆరోగ్య పరిస్థితిని, వాటికి అందించే ఆహార గురించి అడిగి తెలుసుకుని వాటి శ్రద్ధ, ప్రతిస్పందనను పరిశీలించారు. ప్రేలుడు పదార్థాలను పసిగట్టే నాలుగు జాగిలాలు, క్రైమ్ ట్రాకర్స్ రెండు జాగిలాలు పనితీరును ఎస్పీ స్వయంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# హైదరి ఆఫీసర్స్ క్లబ్‌లో షాపింగ్ కాంప్లెక్స్

### శంకుస్థాపనలో ఎమ్మెల్యే దామచర్ల, ఎస్పీ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని హైదరీ ఆఫీసర్స్ క్లబ్ దిన దినాభివృద్ధి చెందడం ఎంతో ఆనందంగా ఉందని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలులోని హైదరి ఆఫీసర్స్ క్లబ్‌లో నూతనంగా ఏర్పాటు చేయనున్న షాపింగ్ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో పాటు జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్, నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొని షాపింగ్ కాంప్లెక్స్ భూమి పూజకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ హైదరి క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పడి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హైదరి క్లబ్ దినదినాభివృద్ధి చెందడం అభినందనీయమన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయటం వలన క్లబ్‌కు మరింత నిధులు సమకూరుతాయని అంతేకాకుండా క్లబ్ సభ్యత్వ నమోదును కూడా వేగవంతం చేసి హైదరి క్లబ్‌ను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా హైదరి క్లబ్ కార్యదర్శి డాక్టర్ గుండవరపు రాఘవ మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ భూమి పూజకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావటం చాలా సంతోషంగా ఉందని, రానున్న రోజుల్లో హైదరి క్లబ్ లో బార్ అండ్ రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, మరొక షటిల్ కోర్ట్, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియంలో క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ అన్నీ కలిపి షాపింగ్ కాంప్లెక్స్‌లా ఏర్పాటు చేయటం వలన మెంబెర్ షిప్ కలిగిన పిల్లలు, ఇతర స్టూడెంట్స్‌కు కలిసి ఆడుకునే విధంగా తదితర నిర్మాణాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ట్రెజరర్ జీవీ ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ ఈదుపల్లి గురునాధరావు, మెంబెర్స్ ఎండి సుల్తాన్ బేగ్, ఎం.శ్రీధర్, కే.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

– సామూహిక శ్రీమంతాల వేడుకలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

– గర్భవతులు, బాలింతలు ఆరోగ్యమైన జీవనం సాగించాలి: ఎమ్మెల్యే ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు లేని జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలు సందర్భంగా బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో గర్భవతులకు నిర్వహించిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, ఎంపిపి ప్రకాశం, ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహిస్తున్న 7వ పౌష్టికాహార పక్షోత్సవాల్లో (పోషణ్ పఖ్వాడా) బాగంగా ఈ రోజు 'మాతా శిశు సుఖీభవ' సామూహిక శ్రీమంతం వేడుకలు నిర్వహించడం, తల్లిపాలుపై అవగాహన, కౌన్సెలింగ్ ఇవ్వడం, సెక్రటేరియట్ స్థాయిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే నిర్వహించడం జరుగుచున్నదన్నారు. స్థానిక శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్ బాగుండాలని బంగారు బాల్యం పేరుతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆడబిడ్డలకు గర్భం దాల్చిన సమయం నుండి ప్రసవం అయ్యేంత వరకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్నదన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేస్‌లో 'పవర్ సెమికండక్టర్ డ్రైవ్‌లు'పై గెస్ట్ లెక్చర్







ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 'పవర్‌సెమి కండక్టర్ డ్రైవ్‌లు' అనే అంశంపై వర్చువల్ గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. రిసోర్స్ పర్సన్‌గా ఎకోఫ్రాస్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, పూణే, మహారాష్ట్రలో పరిశోధన, అభివృద్ధి శాఖలో సీనియర్ పవర్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్‌గా పని చేస్తున్న డాక్టర్ వి.వికె.సత్యకర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్. మద్దిశెట్టి, శ్రీధర్ మాట్లాడుతూ ట్రిపుల్–ఈ విద్యార్థులకు పవర్ సెమికండక్టర్ డ్రైవ్‌లు మీద అవగాహన చాలా అవసరమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జి.వి.కె. మూర్తి మాట్లాడుతూ కోర్ రంగంలో ఉద్యోగాలను ఎంచుకునే ప్రతి విధ్యార్థి కోర్ రంగం గురించి, దానిలో విధివిధానాలను గూర్చి అవగాహన తప్పనిసరి అని పేర్కొ న్నారు. డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బా రావు, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూప అక్మెష్ కాలేజీ మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్–ఈ విభాగాధిపతి, కన్వెనర్ బి.నాగరాజు, కో–ఆర్టినేటర్ బి.విజయ్‌చంద్ర, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్‌ని చూసి భయపడుతున్న మోడీ : సైదా

### అక్రమ కేసులను నిరశిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను ఖండిస్తూ, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు పార్టీ పతాకాలు, ప్లే కార్డులు, నల్ల జండాలతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ 'నేషనల్ హెరాల్డ్ కేసును రాజకీయం చేసి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అసత్య ఆరోపణలతో చార్జ్‌షీట్ దాఖలు చేయడం కేంద్ర ప్రభుత్వ అహంకారానికి, రాజకీయ దురుద్దేశానికి నిదర్శనమని' ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు టీ. నాగలక్ష్మి, కేకేసీ రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ కోఆర్డినేటర్ బిఆర్ గౌస్, కొండెపి కోఆర్డినేటర్ శ్రీపతి సతీష్, సంతనూతలపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు, జిల్లా బీసీ సెల్ చైర్మన్ నట్టే సుబ్బారావు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సుదర్శి రవి, సోషల్ మీడియా అధ్యక్షుడు తాడేపల్లి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రసూల్, బొడ్డు సతీష్, కాకర్ల వేణు, గోరంట్ల కోటేశ్వరరావు, కొణిజేటి గురుబాబు, రమేష్ తదితరులు, సతీష్ తదితర కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొని నిరసన తెలిపారు.





## ఇంటర్‌లో స్టేట్ నాల్గవ ర్యాంక్ సాధించిన అబిద్‌అహ్మద్‌ను అభినందించిన జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్

పొదిలి, మేజర్‌న్యూస్ :స్థానిక విశ్వనాథపురంలోని శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి రాష్ట్రంలో నాల్గవ ర్యాంకు సాధించిన షేక్ అబిద్ అహ్మద్ భాషను జిల్లా ఎక్స్చేంజ్ సూపరింటెండెంట్ ఖాజా మొహిద్దిన్ ప్రత్యేకంగా అభినందించారు. తమ శాఖలో పనిచేస్తున్న షేక్ యాస్తాన్ భాష కుమారుడు షేక్ అబిద్ అహమ్మద్ భాష ఇంటర్ ప్రథమ సంవత్సర ఎంపీసీలో రాష్ట్రస్థాయి నాల్గవ ర్యాంక్ సాధించడం పట్ల సోమవారం స్థానిక విశ్వనాథపురంలోని ఎక్సైజ్ కార్యాలయంలో అభినందించారు

# రసీదుపురంలో రీసర్వే గ్రామసభ



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రసీదు పురం గ్రామంలో రీసర్వే గ్రామసభ నిర్వహించడమైనది. మండలంలో మొత్తం 27 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఇప్పటికీ 8 గ్రామాలు పూర్తి అయ్యాయి. మొదటి విడతగా వీరరా మపురం గ్రామం నిర్వహిస్తుండగా రెండో విడతగా మండలంలో రసీదు పురం గ్రామాన్ని గుర్తించారు. బుధ వారం డిప్యూటీ తహసిల్దార్ కిషోర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రైతు రీ సర్వేకు హాజరూ భూకమతాల్ని తనిఖీ చేయించుకోవాల్సిందిగా తెలిపి ఉన్నారు. అలాగే ఆన్లైన్ లేని వారు ఇతరుల ఖాతాలు, తల్లిదండ్రులు మరణించిన వాళ్లు, కొనుగోలు ద్వారా సంక్రమించిన వారు అందరూ గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి ఆన్లైన్ చేయించుకోవాల్సిందిగా కోరి ఉన్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులకు రీ సర్వే విషయం తెలియపరిచి రీసర్వే కు హాజరు కావలసిందిగా కోరినారు. రైతులం దరూ తప్పనిసరిగా హాజరయ్యి మంచి సర్వే రికార్డును, రెవెన్యూ రికార్డులను రూపొందించుటకు సహకారం అందించాలన్నారు. రసీదుపురం గ్రామంలో మొత్తము విస్తీర్ణం 1288. 66 సెంట్లు కలదు పట్టా భూమి 316.78 ప్రభుత్వ భూమి 548.75 సెంట్లుగా కలదు మొత్తం ఖాతాలు 380 మొత్తం సర్వే నెంబర్లు 141 ముందుగా గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూముల సరిహద్దులు నిర్ణయించి ఎఫ్‌పిఓఎల్ఆర్ పూర్తి చేసి ఆ తదుపరి పట్టా భూములు సర్వే చేస్తామని గ్రామ సభ ముఖంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య, గ్రామ రెవెన్యూ అధికారి గురుస్వామి, గ్రామ సర్వేయర్లు లక్ష్మీనారాయణ, శ్రీనివా సరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పశువుల నీటి తొట్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి: ఎంపీడీవో

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో పశువుల త్రాగునీటి కోసం నిర్మిస్తున్న పశువుల తొట్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా సూచించారు. ఆయన మండలంలోని మొగల్లూరు పంచాయతీలో పశువుల కోసం నిర్మిస్తున్న నీటి తొట్లను ఉపాధి హామీ సిబ్బందితో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి తొట్లను అందుబాటులోకి తెస్తే పశువులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని పంచాయతీల్లో నిర్మిస్తున్న నీటి తొట్లను త్వరగా పూర్తిచే యాలని ఆయన ఆదేశించారు. నీటి తొట్లను కొలతల ప్రకారం పారదర్శకంగా నిర్మించాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మండలంలోని మరపగుంట్ల, కొటాల పల్లి, గన్నవరం, ఇమ్మడి చెరువు, తదితర సచివాల యాల ను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించి సర్వేలన్నీ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సచివాల య సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్య క్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహ బూబ్ బాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ బాటిళ్లు సీజ్, ఒకరు అరెస్టు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేట గ్రామంలో గల గవర్నమెంట్ హాస్పిటల్ నందు అక్రమంగా మద్యం కలిగి ఉండగా ఒక మహిళను ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి అదుపులోకి తీసుకోవడం జరిగినది. ఈ దాడుల్లో సింగరపల్లి గ్రామానికి చెందిన రామలక్ష్మమ్మ అనే మహిళను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుండి 10 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా బేస్తవారిపేట గ్రామం యందు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించుచుండగా పి. బాలకోటిరెడ్డి అనే వ్యక్తిని అదుపులో తీసుకొని అతని మీద కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ప్రొహిబిషన్, ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# గర్భవతులు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: గర్భిణీలు బాలింతలు పౌష్టి కాహారం తీసుకోవాలని వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. బుధవారం చావలి అంగ న్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమృతవాణి మాట్లాడుతూ తల్లులు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారి ఆరోగ్యం స్థాయి పెరుగుతుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈనెల 22వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలోనూ పోషణ పక్వాడ కార్యక్రమం జరుగుతుంద న్నారు. గర్భవతులకు ఆకుకూర ప్రయోజనా లను వివరించారు. గర్భం దాల్చిన అప్పటి నుండి వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. ముందుగా పోషక విలువలపై గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహి ంచారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పద్మ శైలజ గర్భవతులు తల్లులు పాల్గొన్నారు.

**జంపని సెక్టార్ పరిధిలో.....**

జంపని సెక్టార్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యం లో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పోషన్ పక్వాడ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతు లకు మొదట వెయ్యి రోజుల ప్రాధాన్యత గురి ంచి సూపర్వైజర్ మాధవి వివరిం చారు. అదేవిధంగా చిన్నారుల ఎత్తులు బరువులను పరిశీలించి రికార్డులను నమోదు చేశారు. వయ సుకు తగ్గ బరువు లేకపోతే వాటి వివరాలను తల్లులకు వివరించారు. చదలవాడ పోతుమర్రు అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ మాధవి పాల్గొని పిల్లలకు హ్యాండ్ వాష్ గర్భవతులకు పోషకా హారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా పందిటి హరీష్



పామూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సం ఘం ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన తెలుగు యువత పట్టణ అధ్యక్షులు పందిటి హరీష్ ఎన్నికయ్యారు. బుధ వారం అమరజీవి పొట్టి శ్రీరా ములు జయంతిని పురస్కరిం చుకొని కనిగిరిలో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంతరావులు పందిటి హరీష్‌ను ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షు డిగా నియమించారు. ఈ సం దర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షు డు పందిటి హరీష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యతకు కృషి చేస్తూ పేద ఆర్యవైశ్యులకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సహకరిం చిన ఆర్యవైశ్య పెద్దలకు శ్రేయోభి లాషులకు బంధుమిత్రులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనువా సులు, ఆర్గనైజి ంగ్ సెక్రెటరీ ముప్పల శ్రీనివా సులు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, ఆకుతోట శ్రీను వాసులు, బులియన్ మర్చంట్ అసోసియే షన్ అధ్యక్షులు గోష్ట రామారావు, పరకోటి వెంకట చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఋణాల మంజూరుకు దరఖాస్తులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఎస్సీ కార్పొరే షన్ ద్వారా ఋణాలు మంజూరుకు అర్హత కలి గిన అభ్యర్థులు ఈ నెల 14వ తేది నుండి మే నెల 13వతేదీ వరకు కంప్యూటరీకరణ నమోదు చేసుకునుటకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చి నట్లు ఎంపిడిఓ బ్రహ్మయ్య తెలిపారు. ఈ సంద ర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూ ల్ కులముల వారికి ఎస్సీకార్పొరేషన్ 1305 యూనిట్లు మంజూరు చేసి 1305 మంది లబ్ధిదారులకు కేటాయించనున్నట్లు అదేవిధంగా ప్రభుత్వం రాయితీ ఇవ్వనున్నట్లు 21 నుండి 50సంవత్సరాల వయస్సులోపు అర్హత కలిగిన ప్రతిఒక్కరు ఆన్లైన్ నందు నమోదు చేసుకో వాలని ఇందుకుగాను ఆధార్ కార్డు, కులధృ వీకరణ పత్రం, తెల్లరేషన్ కార్డు,పుట్టినతేది ధ్రువీకరణ పత్రం, పాస్ ఫోటోలు, ఫోన్ నెంబర్ కలిగి ఉండాలని అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులు ఎస్సీకార్పొరేషన్ పోర్టల్ నందు కంప్యూటరీకరణ నమోదు చేసుకోవాలని ఎంపిడిఓ ఒకప్రకటనలో తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై గృహిణిలకు అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు బుధవారం బాపట్ల పట్టణం విజయలక్ష్మిపురం లో గల భావన టవర్స్ లో అగ్నిప్రమాదాలపై గృహిణిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉంటే నివారించుకోవచ్చున్నారు. విద్యుత్ ప్రమాదం, గ్యాస్ సిలెండర్ నుంచి గ్యాస్ లీకై మంటలు వ్యాపిస్తే నివారించుకునే విధానాన్ని ప్రదర్శన ద్వారా చూపించారు. అగ్నిప్రమాదాలు జరిగితే 101కు సమాచారమివ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సై షైక్ అబ్దుల్ మునాఫ్,సిబ్బంది గోవర్ధన్ రావు, నాగయ్య, శ్రీనివాస రావు, గోపి కృష్ణ పాల్గొన్నారు.

## కందుకూరికి నివాళులర్పించిన రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమావారిపాలెం పార్క్ లో బంద్రెడ్డి రజని కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి అయన చేసిన సేవలు గురించి విద్యార్థులకు, మహిళలకు వివరించారు. అయన మంచి సంఘ సంస్కర్త, స్త్రీల యొక్క అభివృద్ధి కోసం కృషి చేశారని బాల్య వివాహలను నిర్ములించారు. అనేక రచనలను రాసి గద్దె తిక్కన గా పేరు పొందారు. హిత కారిణి అనే సంస్థ ను ఏర్పాటు చేసి అనేక సేవలు చేసారని వివరించారు. అనంతరం సభ్యులకు స్వీట్స్ అందచేశారు.

## అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రజలు అప్రమత్తంగా ఉన్నట్లయితే అన్ని రకాల అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అగ్నిమాపక శాఖ అధికారి జి వెంకట్రావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ రెసిడెన్సి వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్లల్లో సంభవించే గ్యాస్ లీకేజీలు, వాటి నివారణ వివిధ రకాల అగ్ని ప్రమాదాల కారకాలు నివారణ ప్రయోగాత్మకంగా చేసి చూయించారు. నివారణ చర్యలను ప్రజలతో చేయించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ పి చంద్రశేఖర్, డి ఓ పి రమణయ్య, ఫైర్ మాన్ లు కోటేశ్వరరావు, బాలకృష్ణ, 10వ వార్డ్ కౌన్సిలర్ కొమ్మాలపాటి సుధీర్, అపార్ట్మెంట్ లో నివసించు ప్రజలు ఉన్నారు.

## ఎమ్మెల్యే కృషితో మెరుగుపడుతున్న వైద్యసేవలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు కృషితో బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో వైద్యుల కొరత తీరనుంది. సివిల్ అసిస్టెంట్ సర్జన్ జనరల్ సర్జరీ డాక్టర్ ఆర్ శివప్రసాద్ నాయక్, రేడియాలజీ డాక్టర్ పి దినేష్ బాబు బుధవారం నుండి వైద్యశాలలో అందుబాటులో ఉంటారని బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెం డెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ ఒక ప్రకటనలో తెలిపారు.

## గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గర్భవతులు, బాలింతులు పౌష్టికహారం తీసుకోవాలని ఆవిధంగా ఆహారం తీసుకున్నట్లు అయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, పుట్టిన బిడ్డ ఆరోగ్యం తోపాటు, వ్యాది నిరోధక శక్తి కల్గిఉంటారని ముండ్లమూరు పి.హెచ్.సి డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి అన్నారు. స్థానిక సచివాలయంలో పోషణ పక్వడా కార్యక్రమం నిర్వహించారు. ఐరన్ టాబ్లెట్ తప్పనిసరిగా వాడుకోవాలని డాక్టర్ సూచించారు. యంపిడిఓ ఆర్.జనార్దన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో మెన్ ప్రకారం పిల్లలకు భోజనం వడ్డించాలని కోరారు.అనంతరం గర్భవతులకు సీమంతం నిర్వహించారు. ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజార్ సునీత,పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి, ఎ.ఎన్.యం ప్రభావతి, అంగన్వాడీ కార్యకర్తలు మంజుల, విజయ, కల్ప వల్లి, జ్యోతి, శారమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేనలో విభేదాలు ఖండించిన కాసుల పాండు



కంభం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని కాసుల పాండు కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు కాసుల పాండు మాట్లాడుతూ అర్ధవీడు మండలం కాకర్ల గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ప్రభ ఏర్పాటు చేసుకున్నారు. జనసేన నాయకులు అందరూ కలిసి పండగ మహెూత్సవం జరుపుకొనుటకు ప్రజలతో కలసి ఎలక్ట్రిక్ ప్రభను ఏర్పాటు చేసుకొనుటకు సిద్ధంగా ఉన్నందుకు జనసేన గిద్దలూరు నియోజకవర్గం ఇన్చార్జి సాయిబాబా అనుచరులు కాల్వ బాల రంగయ్య వారి అనుచరులు దౌర్జన్యంగా మాట్లాడి మీరు పెట్టడానికి వీలు లేదని గొడవ చేయటం జరిగిందని కాసుల పాండు వివరించారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గానికి చెందిన అందరూ కలిసి పండగ చేసుకోవాలని కోరికతో జనసేన నాయకులు పాండు ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ప్రభను అడ్డుకొని నాపై తప్పుడు ప్రచారం చేశారని జనసేన నాయకులు పాండు ఖండించారు.

## రెండు ఆటోలు సీజ్: ఎస్సై శ్రీరామ్



కనిగిరి, మేజర్‌న్యూస్: రహదారి భద్రత నిభందనలు అతిక్రమించి ఆటోలు నడుపుతున్న ఇద్దరు ఆటో డ్రైవర్లను అదుపులోకి తీసుకొని రెండు ఆటోలు సీజ్ చేసినట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. బుధవారం ఎస్సై శ్రీరామ్ తన సిబ్బందితో కనిగిరి-పొదిలి హైవే రోడ్డులోని పొగాకు బోర్డు దగ్గర వాహనాల తనిఖీ చేస్తుండగా, పొదిలి వైపు నుండి కనిగిరి టౌన్ కి ఏపి 39 టికె 3414, ఏపి 39 యుజె 6934 అను నంబర్లు గల ఆటో డ్రైవర్‌లు తమ వాహనములను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఆటోలో పరిమితికి మించి ఎక్కువగా ప్రయాణికులను రెండు వైపుల ఎక్కించుకొని మరియు ఆటోలో వెనుక వైపు నిలబడి ప్రయాణిస్తున్నారు. ఆటో డ్రైవర్లకు ఎటువంటి లైసెన్స్, ఇన్సురెన్స్ లేకుండా ఆటోను వేగంగా, నిర్లక్ష్యంగా, అజాగార్తగా నడుపుతూ మానవ ప్రాణాలకు, ఇతర వ్యక్తి గత భద్రతకు ప్రమాదం జరిగే విధంగా ఆటో నడుపుచుండగా ఆటో డ్రైవర్లను అదుపులోనికి తీసుకొని రెండు ఆటోలు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా పరిమితికి మించి ఆటోలో కూలీలను, ఆటోలో ముందు వెనకాల ప్రయాణికులు ఎక్కించన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొని, జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

# మౌలిక వసతులపై అధికారులు దృష్టి సారించండి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: చినగంజాం మండలం చిన్న కొత్త గొల్లపాలెం గ్రామంలో రూ.3.67కోట్లతో సిసి రోడ్లు నిర్మించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగంగా సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని కలెక్టర్ చెప్పారు. ఈనెల 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించిన నేపథ్యంలో ఆ గ్రామంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీఎంకి ప్రజలిచ్చిన అర్జీలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మేలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. ఇప్పటికే శరవేగంగా సర్వే పూర్తి చేసి, పంచాయితీలో తీర్మానాల అనంతరం సిసి రోడ్లు మంజూరు చేశామన్నారు. తక్షణమే సిసి రోడ్లు నిర్మించాలని పిఆర్ ఈఇని ఆదేశించారు. 17 గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశామని త్వరగా నిర్మించాలన్నారు. మూడు గృహాలకు నాలుగు రోజుల క్రితమే విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ఆరు సబ్ స్టేషన్లు కావాలని ప్రజల నుంచి వినతులు వచ్చాయని, వాటికి భూమి గుర్తించాలన్నారు. 28 గ్యాస్ కనెక్షన్లు కావాలని వచ్చిన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని తక్షణమే మంజూరు చేయాలన్నారు. 304 గృహాలు ఉండగా వాటన్నింటికీ బలజీవన్ మిషన్ కింద కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఆ కుటుంబాలన్నింటికీ సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్తు సౌకర్య కల్పించాలన్నారు. పక్కా గృహాలు కావాలని 91 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయని, వాటిని తక్షణమే పరిశీలించి వేగంగా మంజూరు చేయాలన్నారు. 304 గృహాలకు ఎస్ఎఫ్ఎల్ ద్వారా అంతర్జాలం(ఇంటర్నెట్) సౌకర్యం కల్పించాలన్నారు. చెత్త సంపద కేంద్రానికి రెండు సెంట్ల భూమి కేటాయించి, ఉపాధి హామీ పథకం నిధులతో షెడ్ నిర్మించాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణ పనులు రెండు రోజుల్లో ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో కె శ్రీనివాసరావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గయాజ్‌ను పరామర్శించిన దద్దాల



పామూరు, మేజర్‌న్యూస్: అనారోగ్యానికి గురై కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గయాజ్‌ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న దద్దాల నారాయణ యాదవ్ వైసిపి నాయకులతో కలిసి గయాజ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్ చాంద్ బాషా, షేక్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, తుపాకుల ఆంజనేయులు రెడ్డి, తాతపూడి రాము, నాయబ్ రసూల్, యిర్రి కృష్ణారెడ్డి, పిన్నిక రత్తయ్య, రేగలగడ్డ నాగరాజు, బద్రిస్వామి రంగారెడ్డి, పోతుల రమేష్, గాజుల్లపల్లి శ్రీనివాసులరెడ్డి, మంచికంటి మధు, పబ్బత్తి సూరి, దర్శి సుబ్రహ్మణ్యం, చల్లా సుబ్బారావు, ఆవుల భాస్కర్ రెడ్డి, సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, రసూల్ ఖాన్, థమ్సప్ మాభాష, పాలేటి ప్రేమ్ కుమార్, మర్రిరాజు, షేక్ కాలేషా, మితికాల బాలకృష్ణ, గురుస్వామి, తమ్మినేని శివరామిరెడ్డి, చింతలపూడి మల్లికార్జున రెడ్డి, మద్దెల హరీష్, బాల బ్రహ్మచారి, బత్తుల పుల్లయ్య, సయ్యద్ షంషూర్,షేక్ నాగూర్ బాషా, షేక్ వసీమ్, షేక్ ఖాజా, లుక్ రసూల్, ఈర్ల శ్రీను, కంటూ కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ, పిల్లలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల అందజేత



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రం (సెంటర్ కోడ్ 219)లో నిర్వహించిన పోషణ పక్వాడ, సామూహిక సీమంతాలు, ప్రీ స్కూల్ పూర్తి చేసిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ కమల కుమారి, సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ, అక్షింతలతో ఆశీర్వాదం పలుకుతూ సిడిపిఓ కమల కుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రోజూ తగినంత పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మస్తాన్ నాయక్ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి వారి తొలి విద్యా విజ్ఞాన ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కమల కుమారి, సూపర్వైజర్ అంజమ్మ, ఎంఈఓ మస్తాన్ నాయక్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యకర్తలు పందిటి మల్లేశ్వరి దేవి, షేక్ ముంతాజ్ బేగం, జెడి లక్ష్మమ్మ, నాగమల్లేశ్వరి, సుజాత, సుహాసిని, అంజలీదేవి, భాగ్యలక్ష్మి, రాణి, రామలక్ష్మి కుమారి, అంగన్వాడీ ఆయా మరియమ్మ పాల్గొన్నారు. స్థానికంగా పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రైల్వే పనులను సందర్శించిన టిడిపి నేతలు

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరిలో జరుగుతున్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే పనులను టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ కాజా రంతుల్లా, నుచ్చుపొద టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అరెకొండ హరిప్రసాద్ సందర్శించారు. బుధవారం కనిగిరిలో నిర్మించిన రైల్వే స్టేషన్, ట్రాక్ నిర్మాణాలను పరిశీలించారు.

## ఆత్మహత్యకు పాల్పడిన మహిళ మృతి



బాపట్ల మేజర్‌న్యూస్: ఇటీవల పట్టణంలో రైల్వే స్టేషన్ ఎదురు గల ప్రైవేట్ ట్రావెల్ ఏజెన్సీస్ దుకాణంలో వ్యక్తిగత కారణాలతో పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్నా నల్లమోతు మాధవి గుంటూరు ప్రైవేట్ ఆసపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందింది అని సమీప బంధువులు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళికపై మండల స్థాయి శిక్షణ



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగు కార్యాలయం నందు బుధవారం వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయి సిబ్బంది, వెలుగు సిబ్బంది, గ్రామైక్య సంఘాల అధ్యక్షులకు మండల వ్యవసాయి అధికారి అధ్యక్షతన మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస రావు పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎక్కువ మంది రైతులు ప్రకృతి సేద్య పద్ధతులు పాటించేలాగ అవగాహన కల్పించి, ప్రకృతి సేద్యానికి కావలసిన వనరులను అందుబాటు వుంచుకోవాలన్నారు. అలాగే సమైక్య సంఘాలలోని మహిళలు కూడా వారి సంఘాలలోని మహిళా రైతులతో ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎఇవో వంశీ, వివఎలు, ఏపిఎం, సిసి, ఎమ్మెస్ అధ్యక్షురాలు, వివో ఓబి మెంబర్లు, వివోఏలు, యూనిట్ ఇంచార్జీలు ఐసిఆర్‌పిలు, రైతులు హాజరయ్యారు.